## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.27-02-2015 శుక్రవారము ఉదయం గం.11.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 24-02-2015.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/281- ది.06-02-2015 శుక్రవారము ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/282- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్ సూయజ్ ఫారం నందు పెరిగిన పేరా గడ్డిని ఒక సంవత్సర కాలమునకు కోసుకొను నిమిత్తము లీజుకు యిచ్చుటకుగాను టెండర్-కం-బహిరంగ వేలము నిర్వహించగా బహిరంగ వేలము నందు శ్రీ కె.తిరుపతి వెంకయ్యగారు హెచ్చు మొత్తము రూ.55,000/-లు ఆఫర్ చేసినందున ది.24-5-2013న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1337 ప్రకారము ది.1-8-2013 నుండి 31-7-2014 వరకు ఒక సంవత్సర కాలము లీజుకు యిచ్చుట జరిగినది.

ది 31-7-2014 తేదితో ఒక సంవత్సర కాలము లీజు కాలపరిమితి ముగిసినందున ది.1-8-2014 నుండి 31-10-2014 వరకు 12 శాతము పెంపుదల చేసి 3 నెలల కాలమునకు లీజు కాలపరిమితి పొడిగించుట జరిగినది.

అజిత్‌సింగ్ నగర్ ఏరియాలోని S.T.P. ప్లాంట్ నందు పెరిగిన గడ్డిని లీజుకు యిచ్చు విషయములో ది 31-7-2014న జరిగిన టెండరు కమిటి సమావేశము నందు సంవత్సరము లీజు మొత్తము నిర్ణయించు విషయములో జాయింట్ డైరెక్టరు, పశు సంవర్ధకశాఖ వారికి లేఖ వ్రాయవలసినదిగా నిర్ణయించిన మీదట ది 20-8-2014న లేఖ వ్రాయుట జరిగినది.

ది.23-9-2014న జాయింట్ డైరెక్టరు, పశు సంవర్ధకశాఖ వారు అజిత్‌సింగ్ నగర్‌లోని S.T.P. ప్లాంట్ నందు పెరిగిన పేరా గడ్డిని కోసుకొను హక్కును సంవత్సరము కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను సంవత్సరమునకు లీజు మొత్తము రూ.75,000/-లుగా నిర్ణయించవచ్చునని వారి లేఖలో తెలియజేయుట జరిగినది.

కార్పొరేషన్ చట్టములోని సెక్షన్ 148 (1) ననుసరించి ఒక సంవత్సర కాలము అనగా ది.1-11-2014 నుండి ది.31-10-2015 వరకు లీజు కాలపరిమితి పొడిగించుచూ సంవత్సరమునకు లీజు మొత్తము రూ.75,000/-లుగా నిర్ణయించి లీజు పొడిగింపు ఉత్తర్వులను కమీషనరుగారిచే జారీ చేయబడినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారికి సమాచారము కొరకు ఉంచడమైనది.
(ఆర్‌సి.ఎన్5-154656/2012)

3/283- విజయవాడ నగరములో ఆస్థి వివరముల సర్వే మరియు ఇంటి నెంబర్లు వేయు పద్ధతినకు సంబంధించిన ప్రాజెక్టు వర్కునకు ఆఫీసు వసతి కలుగజేయవలసినదిగా M/s.CADD-INFO Software Solutions వారు వారి లేఖ తేది.20-12-2011 నందు కోరియున్నారు.

వారి అభ్యర్థననుసరించి పటమటలోని సర్కిల్-3 ఆఫీసులో గల 2వ అంతస్థులోని మీటింగ్ హాలులో ఒక ప్రక్కగా విభజన గోడను నిర్మించి గదిని ఏర్పాటు చేసి గవర్నమెంటు విధానము ప్రకారము వారికి నెలకు రూ.4,548/-లుగా అద్దెను నిర్ణయించి ది.1-2-2012 నుండి 31-12-2012 వరకు వారికి కేటాయించడం జరిగినది.

మరలా సదరు సంస్థవారు సదరు లీజును ప్రస్తుత అద్దెపై 11.11% చొప్పున పెంపుదల చేస్తూ మరియొక సంవత్సర కాలము అనగా ది 1-1-2013 నుండి 31-12-2013 వరకు 11.11% చొప్పున రూ.5,053/-లు నెలకు చెల్లించు పద్ధతిపై లీజు కాలపరిమితి పొడిగించుట జరిగినది.

ది 31-12-2013 తేదితో సంవత్సర కాలము లీజు కాలపరిమితి పూర్తి అయినందున ది 28-2-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1622 ప్రకారము మరియొక సంవత్సరము ది 1-1-2014 నుండి 31-12-2014 వరకు 11.11% చొప్పున అద్దె పెంపుదల చేసి (5053+561 = 5614/-) లీజు కాల పరిమితి పొడిగించుట జరిగినది. దరిమిలా ది 9-12-2014 నందు సదరు లీజుదారుడు మరియొక 3 సంవత్సరములు లీజు కాలపరిమితి పొడిగింపు కోరినారు.

కార్పోరేషన్ చట్టంలోని సెక్షన్ 148 (1) ననుసరించి ప్రస్తుత అద్దెపై 11.11% పెంపుదల చేయుచూ అనగా ప్రస్తుత అద్దె రూ.5,614/-లు/- + రూ.624/- (11.11%) = రూ.6,238/-లు నెలకు చెల్లించు పద్ధతిపై ది 1-1-2015 నుండి 31-12-2015 వరకు లీజు పొడిగింపు ఉత్తర్వులను కమీషనర్ గారిచే జారీ చేయబడినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారికి సమాచారము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.ఎన్5-168815/11)

4/284- విజయవాడ నగరపాలక సంస్థ 3 సర్కిల్ కార్యాలయముల పరిధిలో M/s. Walgo Infra వారికి 26 Antenna Poles ను ఏర్పాటు చేసుకొను నిమిత్తం ది 29-9-2011 నుండి ది 30-9-2018 వరకు 7 సంవత్సరముల కాలమునకు మరియు ది1-5-2013 నుండి 30-4-2018 వరకు 5 సంవత్సరముల కాలమునకు 9 Antenna Poles ఏర్పాటు చేసుకొను నిమిత్తం లీజుకు యిచ్చుట జరిగినది. సదరు లీజు దారు ది 31-10-2014 వరకు లీజు బకాయిలు చెల్లించనందు వలన అపరాధ రుసుముతో కలిపి ఈ క్రింది విధముగా చెల్లించవలసి యున్నది.

| | |
|---|---|
| చెల్లించవలసిన లీజు మొత్తము (ది 29-9-2011 నుండి ది 31-10-2014 వరకు) | రూ.2,29,733/- |
| అపరాధ రుసుము | రూ.1,27,924/- |
| చెల్లించవలసిన మొత్తము | రూ.3,57,657/- |
| ది 26-11-2014న చెల్లించిన మొత్తము | రూ.3,30,000/- |
| యింకనూ చెల్లించవలసిన మొత్తము | రూ. 27,657/- |

M/s. Walgo Infra వారు లీజు బకాయిలు మొత్తము రూ.2,29,733/-లు చెల్లించుట జరిగినది. సదరు లీజు బకాయిలు సకాలములో చెల్లించనందున సదరు మొత్తముపై అపరాధ రుసుము రూ.1,27,924/-లు విధించగా రూ.1,00,267/-లు మాత్రమే చెల్లించినారు. అపరాధ రుసుము నిమిత్తము రూ.27,657/-లు యింకనూ లీజుదారు చెల్లించవలసి ఉన్నది.

లీజుదారు అయిన M/s. Walgo Infra వారు ది 14-11-2014న గల అర్జీలో యిక ముందు సక్రమముగా అద్దెను చెల్లించగలనని తెలియజేయుచూ అపరాధ రుసుము రద్దు పరచవలసినదిగా కోరినందున అపరాధ రుసుము రూ.27,657/-లును రద్దు పరచు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-146413/2011)

5/285- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ నందు 10 మంది సభ్యులు CMEY డ్వాక్వా గ్రూపు అయిన (శ్రీ సాయి యువజన సంఘం) వారు ది.12/2007 సం.ము నుండి పనిచేయుచున్నారు. సదరు CMEY Group వారికే ప్రతి నెల నగరపాలక సంస్థలో పనిచేయుచున్న వివిధ CMEY Group ల ప్రకారంగానే జీతములు చెల్లింపులు జరుగుచున్నది.

సదరు గ్రూపుకి సంబంధించి జీతము చెల్లించుటకు ది.01-04-2014 నుండి 31-03-2015 వరకు రూ.9,48,500/-లు అంచనాలు తయారుచేసి కమీషనర్ గారి అనుమతితో జీతములు చెల్లింపు ప్రక్రియ జరుగుచున్నది. కానీ ఆడిట్ వారి సూచనలు ప్రకారంగా సదరు జీతము చెల్లింపులు ప్రక్రియ స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసినదిగా తెలియజేసినారు.

కావున, సదరు "శ్రీ సాయి యువజన సంఘం" CMEY Groupకి ది.01-04-2014 నుండి 31-03-2015 వరకు రూ.9,48,500/-లు జీతము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.V1-107773/2008)

6/286 - ది.22-04-2011వ తేదీన మరణించిన పి.రామకృష్ణకి వారి భార్య అయిన శ్రీమతి పి.పార్వతి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004456/F.P/P.2/2014-15, తేది.29-01-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను మరియు మరణించిన పి.రామకృష్ణ, ఆర్.జి.యమ్. వారి కుమార్తె అయిన కుమారి పి.చాముండేశ్వరికు 2వ భాగమును రూ.49,960/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిపార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.5,765/-ల చొప్పున ది.23-04-2011 నుండి,
2) మరణ పారితోషికము శ్రీమతి పి. పార్వతికి 1వ భాగమున రూ.49,960/-లు ఒకే మొత్తము గాను,
3) మరణ పారితోషికమును పి.రామకృష్ణ, ఆర్.జి.యమ్. వారి కుమార్తె అయిన కుమారి పి.గాయత్రికు 2వ భాగమును రూ.49,960/-లనుఒకే మొత్తము గాను,
4) మరణ పారితోషికమును పి.రామకృష్ణ, ఆర్.జి.యమ్. వారి కుమార్తె అయిన కుమారి పి.చాముండేశ్వరికు 3వ భాగమును రూ.49,960/-లనుఒకే మొత్తముగాను,
5) కుటుంబ పించను రూ.5,765/- పించను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.22-04-2018 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:23-04-2018 నుండి నెలకు రూ.3,459/-లు చొప్పున శ్రీమతి పి.పార్వతి, W/o లేటు పి.రామకృష్ణ, ఆర్.జి.యమ్.కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి పి.పార్వతి, W/o లేటు పి.రామకృష్ణ, ఆర్.జి.యమ్.కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-160419/2014)

7/287- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.03-02-2015 నుండి ది.09-02-2015 తో ముగియు కాలమునకు మరియు ది.10-02-2015 నుండి ది.15-02-2015 తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

8/288- లబ్బీపేట, బృందావన కాలనీలో గల విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన చీఫ్ యింజనీర్ గారి క్వార్టర్స్ ఖాళీగా ఉన్నందున ఈ దిగువ తెలిపిన వారు అద్దెకు యివ్వవలసినదిగా కోరుతూ అర్జీలు దాఖలు చేయుట జరిగినది.

1) గౌరవ ముఖ్యమంత్రివర్యులు గారికి సెక్యూరిటి ఆఫీసు ఏర్పాటు చేయు నిమిత్తము ది.29-10-2014న గల అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, A.P., హైదరాబాద్ వారి లేఖ నెం.ID.No.1428/SW-6/AP/2014 ద్వారా కోరినారు.

2) గౌరవ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు క్యాంప్ ఆఫీసు ఏర్పాటు చేయు నిమిత్తము D.O.Lr.No.101/M (B.C.W.& E, H & Excise)/2014, ది.20-9-14 ద్వారా కోరినారు.

3) డిస్ట్రిక్ రిజిస్ట్రార్, విజయవాడ వారు పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును ఏర్పాటు చేయు నిమిత్తము వారి లేఖ నెం.E1/833/2014, ది.10-11-2014 ద్వారా కోరినారు.

సదరు చీఫ్ యింజనీర్ గారి క్వార్టర్స్ ఇంజనీరింగ్ సెక్షన్ ఆధీనములో నిర్వహించబడుతూ, ప్రస్తుతము ఖాళీగా ఉన్నదనియూ, మరియు సదరు భవనము యొక్క ప్లింత్ ఏరియా 1880.41 చ.అ.లుగా ఉన్నదని తెలియపర్చుతూ సదరు చీఫ్ యింజనీర్ గారి క్వార్టర్స్ నివాస ఉపయోగమునకు, లీజుకిచ్చుటకుగాను ఏవిధమైన మార్గదర్శకాలు ఎస్టేట్ సెక్షన్ నందు లేవని తెలియపర్చుతూ, యితర వాణిజ్య లీజులకు యిచ్చుటకుగాను G.O.Ms.No.56 MA & UD, ది.05-02-2011 నందు పేర్కొనబడిన ప్రకారము చ.గ.నకు రూ.33,000 మరియు బిల్డింగ్ ఏరియా చ.అ.నకు రూ.700లు చొప్పున అద్దెను లెక్కించడమైనది.

1. సదరు లెక్కింపు ప్రకారము కమర్షియల్ లీజునకు చదరపు అడుగునకు రూ.36.38 పై.ల చొప్పున సదరు భవనమునకు నెల అద్దె రూ.68,425/-లు.
2. G.O.Ms.No.63 Finance (EXPR-PW) Dept., dt.18-04-2011 ప్రకారము గవర్నమెంట్ ఆఫీసులకు లీజుకిచ్చిన యెడల, చదరపు అడుగునకు రూ.7 లు చొప్పున లెక్కించినచో సదరు భవనమునకు నెల అద్దె రూ.13,163లు.

కనుక, ఖాళీగా ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ యింజనీర్ గారి క్వార్టర్స్ భవనమును పైన పేర్కొనిన ముగ్గురిలో ఎవరికి 3 సం.ల కాలమునకు లీజుకు కేటాయింపు చేయవలయును అనే విషయముపైన మరియు నెల అద్దె కమర్షియల్ లీజుపైన అనగా అద్దె రూ.68,425/-లు లేక గవర్నమెంట్ ఆఫీసులకు కేటాయింపు చేయు లీజు అనగా రూ.13,163/-లు అనే విషయములపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.N5-147235/2014)

9/289- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **అజిత్‌సింగ్ నగర్ యం.కె బేగ్ షాపింగ్ కాంప్లెక్సు** నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజుకాలము 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, G.O.Rt.No.535 MA, dt.08-07-1998 మరియు G.O.Rt.No.791 MA, dt.01-07-2002 లను అనుసరించి, ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక 3 సం.ల కాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ, వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Present Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 5 | 66 | Sk Basheer | 01-10-2011 | 30-09-2014 | 01-10-2014 to 30-09-2017 | 150 | 200 |
| 2 | 7 | 66 | Sk.Subhani | 01-10-2011 | 30-09-2014 | 01-10-2014 to 30-09-2017 | 150 | 200 |
| 3 | 8 | 66 | D Veerabadra Rao | 01-10-2011 | 30-09-2014 | 01-10-2014 to 30-09-2017 | 150 | 200 |
| 4 | 9 | 66 | K Prasada Rao | 09-03-2010 | 08-03-2013 | 09-03-2013 to 08-03-2016 | 200 | 267 |

(N3-134855/2014)

10/290- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **రాజీవ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు** నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజుకాలము 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా షాపు/షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, G.O.Rt.No.535 MA, dt.08-07-1998 మరియు G.O.Rt.No.791 MA, dt.01-07-2002 లను అనుసరించి, ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక 3 సం.ల కాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ, వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Present Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 11 | 42.6 | Y.ALLU REDDY | 01-07-2011 | 30-06-2014 | 01-07-2014 to 30-06-2017 | 405 | 540 |

(Rc.N3-106938/2014)

11/291- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు** నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజుకాలము 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, G.O.Rt.No.535 MA, dt.08-07-1998 మరియు G.O.Rt.No.791 MA, dt.01-07-2002 లను

అనుసరించి, ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక 3 సం.ల కాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ, వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Present Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 10 | 131.25 | G.V RAGHAVENDRA RAO | 01-01-2010 | 31-12-2012 | 01-01-2013 to 31-012-2015 | 1137 | 1516 |
| 2 | 15 | 131.25 | M D HAMEED KHAN | 21-02-2010 | 20-02-2013 | 21-02-2013 to 20-02-2016 | 1041 | 1388 |
| 3 | 16 | 131.25 | D S A KUMAR | 21-02-2010 | 20-02-2013 | 21-02-2013 to 20-02-2016 | 1668 | 2229 |
| 4 | FF9 | 131.25 | CH SRIDHAR | 04-09-2011 | 03-09-2014 | 04-09-2014 to 03-09-2017 | 1500 | 2000 |

(Rc.N3-106932/2014)

12/292- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **Opp. గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపము స్టాల్స్** నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజుకాలము 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా షాపు/షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, G.O.Rt.No.535 MA, dt.08-07-1998 మరియు G.O.Rt.No.791 MA, dt.01-07-2002 లను అనుసరించి, ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక 3 సం.ల కాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ, వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Present Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 18 | 101 | K V V RAGHU | 02-10-2011 | 01-10-2014 | 02-10-2014 to 01-10-2017 | 333 | 444 |

(Rc.N3-106929/2014)

13/293- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి కళాక్షేత్రము వద్ద గల డ్వాక్వా షాపు నెం.1 నకు ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015 న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరు దారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 96.80 | 3,252 | **యం.వాణి** | **39,024** | **40,000** | **3,56,000** | **9,756** | **Ist Highest Bidder** |
| | | | జి.అప్పారావు | 39,024 | 55,000 | 3,55,000 | 10,000 | IInd Highest Bidder |
| | | | పి.రమేష్ | 39,024 | 51,000 | 3,04,000 | 9,756 | IIIrd Highest Bidder |
| | | | సి.హెచ్. మురళీ | 39,024 | 1,30,869 | 2,25,000 | 10,000 | IVth Highest Bidder |
| | | | కె.శ్రీనివాస రావు | 39,024 | 75,000 | 2,06,00 | 9,756 | Vth Highest Bidder |

పై పట్టిక నందు షాపు నెం. 1నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీమతి యం.వాణి గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.3,56,000/-లు** ఆఫరు చేసియున్నారు. మరియు ఆఫర్ చేసిన గుడ్‌విల్ కి సంబంధించి 50% అనగా రూ.1,78,000/-లు గాను ఇ.యం.డి రూ.9,756/-లు మినహాయించగా బ్యాలెన్సు రూ.1,68,244/-లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన బ్యాంకర్సు చెక్కు నెం.157406, తేది.22-01-2015 ను ఆఫీసునకు సమర్పించినారు. సదరు షాపునకు నెలకు రూ.3,252/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

తుమ్మలపల్లి కళాక్షేత్రము వద్ద గల డ్వాక్వా షాపు నెం.1 కు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ కంటే హెచ్చు మొత్తమును ఆఫరు చేసిన వారి టెండరును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.. (Rc.N3-104645/2014).

14/294- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **రాణి గారి తోట, కృష్ణలంక** సిమెంటు గోడౌన్ దగ్గర గల ఖాళీ షాపు నెం.1 మరియు 3 లకు ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక

నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ.లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 143 | 2,500 | **పి.శోభన్ కుమార్** | **10,000** | **10,000** | **11,000** | **2,500** |
| | | | జి.నాగిరెడ్డి | 10,000 | 10,200 | 0 | 2,500 |
| | | | కె.ప్రభాకర రావు | 10,000 | 10,100 | 0 | 2,500 |
| 3 | 81 | 1,875 | యం.చలమారెడ్డి | 7,500 | 7,500 | ___ | Not paid |

**రాణి గారి తోట** సిమెంటు గోడౌన్ దగ్గర గల షాపు నెం.3నకు ఆఫీసు వారు నిర్ణయించిన EMD రూ.1875/-లు డి.డి. టెండరు షెడ్యూలుతో జత చేయకుండా టెండరు దాఖలు చేయుట మరియు టెండరు షెడ్యూలుపై సంతకము చేయనందున మరియు టెండరు కం బహిరంగ వేలము నందు పాల్గొనక పోవుట వలన సదరు టెండరును తిరస్కరించడమైనది.

పై పట్టిక నందు షాపు నెం.1నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ పి.శోభన్ కుమార్ గారు** హెచ్చు మొత్తము గుడ్‌విల్ అనగా **రూ.11,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.2500/-లు అద్దె చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

**రాణి గారి తోట** సిమెంటు గోడౌన్ దగ్గర గల షాపు నెం.1నకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌నకు అదనముగా రూ.1000/-లు ఆఫరు చేసినందున హెచ్చు మొత్తము టెండరును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది..
(Rc.N5-110469/2013).

15/295- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గోవిందరాజులు షాపింగ్ కాంప్లెక్సు నందలి ఖాళీ షాపు నెం.5 నకు ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును

నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరు దారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 160 | 5,820 | **యస్. ఆనంద్** | **69,840** | **1,00,000** | **4,30,000** | **17,460** | **Ist Highest Bidder** |
| | | | సి.హెచ్. వెంకట కృష్ణ | 69,840 | 70,000 | 4,21,000 | 17,460 | IInd Highest Bidder |
| | | | జి.నారాయణ రావు | 69,840 | 70,200 | 4,14,000 | 17,460 | IIIrd Highest Bidder |
| | | | పి.అరుణ్ | 69,840 | 73,251 | 3,51,000 | 17,460 | IVth Highest Bidder |
| | | | సి.హెచ్. మురళీ | 69,840 | 1,15,000 | 2,72,000 | 17,500 | Vth Highest Bidder |
| | | | బి.శివ నాగ రాజు | 69,840 | 2,10,933 | 2,30,000 | 17,460 | VIth Highest Bidder |
| | | | బి.రమేష్ | 69,840 | 2,00,007 | 2,00,000 | 17,460 | VIIth Highest Bidder |
| | | | జి.చిరంజీవి | 69,840 | 72,000 | 0 | 17,460 | VIIIth Highest Bidder |

పై పట్టిక నందు షాపు నెం. 5నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ యస్.ఆనంద్ గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.4,30,000/-లు** ఆఫరు చేసియున్నారు. మరియు ఆఫర్ చేసిన గుడ్‌విల్ కి సంబంధించి 50% అనగా రూ.2,15,000/-లు గాను ఇ.యం.డి రూ.17,460/-లు మినహాయించగా బ్యాలెన్సు రూ.1,97,540/-లను ఐ.యన్.జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారిచే జారీ చేయబడిన డి.డి.నెం.677236, తేది.22-01-2015 ను ఆఫీసునకు సమర్పించినారు. సదరు షాపునకు నెలకు రూ.5,820/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

గోవిందరాజులు షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.5 కు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ కంటే హెచ్చు మొత్తమును ఆఫరు చేసిన వారి టెండరును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.. (Rc.N3-111000/2014).

16/296- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ. నెం.MC/004157/P2/2014-15, dt.28-11-2014 నందు శ్రీమతి టి.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కరునకు ఈ దిగువ తెలిపిన కమ్యుటేషన్ పింఛను లాభములను క్రింది విధముగా నిర్ణయించి పంపినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.3,35,298/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేది నుండి గానీ లేదా కమ్యుటెడ్ వ్యాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందైతే అప్పటి నుండి తన పింఛను రూ.8,525/-ల నుండి నెలకు రూ.3,410/-లు మినహాయించి మిగిలిన రూ.5,115/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీమతి టి.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-138488/2013)

17/297- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.16-02-2015 నుండి ది.21-02-2015 తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

18/298- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 26A వార్డు నందు అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గల B.V.R. షాపింగ్ మాల్స్ (P) లిమిటెడ్ గల ఆస్థికి మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీమతి పొట్లూరి సాయి పద్మగారు తన అర్జీ నందు కాంప్లెక్స్ నందు సివరేజ్ ట్రీట్మెంటు ప్లాంటును ఏర్పాటు చేసుకున్నట్లుగాను మరియు రెయిన్ వాటర్ హార్వెస్ట్‌ను కూడా కలిగి ఉన్నందున ప్రభుత్వం వారు జారీ చేయబడిన G.O.Ms.No.168 నందలి క్లాజ్-22 ఉత్తర్వుల ప్రకారం ఆస్థి పన్ను నందు 10% (పది శాతం) మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు ఆస్థికి నగరపాలక సంస్థ M/s. B.V.R. Malls Pvt. Ltd., పేరున ది.01-04-2014 నుండి అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గా రూ.31,05,626/-లు అర్ధ సంవత్సరమునకు పన్ను విధించుట జరిగినది.

సదరు అర్జీని పరిశీలించి రిమార్కుల కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-III గారిని కోరగా B.V.R. షాపింగ్ మాల్స్ నందలి బేస్‌మెంటు 3 నందు 50 KL కెపాసిటీ గల (STP) సివరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు నిర్మించుకొని దానిని రీసైక్లింగ్ పద్ధతిన తిరిగి టాయిలెట్స్ నందు, మరియు చిల్లింగ్ ప్లాంట్‌ల కొరకు వాడుకొనుచున్నట్లుగా తెలియచేస్తూ, అంతే కాకుండా (RWHS) రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు కూడా సదరు బిల్డింగ్ నందు కలదని వారి రిమార్కుల నందు తెలిపినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేయబడిన G.O.Ms.No.168 నందలి క్లాజ్-22 ప్రకారం సివరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు ఏర్పాటు చేసుకుని ఆ నీటిని రీసైక్లింగ్ పద్ధతిన తిరిగి వాడుకొనటమే కాకుండా, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సదుపాయము గల మాల్స్‌కు వారి యొక్క ఆస్థిపన్ను నందు 10% రిబేటు ఇచ్చే అవకాశము కలదు.

కావున పైన తెల్పిన విధంగా సదరు అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గల B.V.R. షాపింగ్ మాల్స్ (P) లిమిటెడ్ వారికి ఆస్థిపన్ను విధించిన తేదీ ది.01-04-2014 లగాయతు రూ.31,05,626/- లు అందు 10% అనగా రూ.3,10,563/- లు మినహాయింపు ఇచ్చు విషయములో ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.A10-143533/14)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.192, తేది: 22-12-2014 నందు పరిశీలనార్థమై వాయిదా వేయడమైనది; స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.223, తేది: 08-01-2015 నందు ప్రభుత్వం వారి జీ.ఓ. యాక్టుగా రూపొందలేదు కాబట్టి పరిశీలనార్థము వాయిదా వేయటమైనది).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి
శ్రీ జి. నాగరాజు, బి.ఏ.,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 27-02-2015

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.19-02-2015 గురువారము జరుగవలసిన స్థాయీ సంఘ సాధారణ సమావేశము వాయిదా వేయబడి ది.27-02-2015 శుక్రవారము ఉదయం గం.11.30ని.లకు జరిగినది. సదరు సమావేశపు తీర్మానములు యిందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ (FAC).

నకలు: డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.27-02-2015న శుక్రవారం ఉదయం గం.11.30ని.లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/281 | - | ధృవకరించడమైనది. |
| 2/282 | - | పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 3/283 | - | పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/284 | - | సదరు అంశముపై పూర్వాపరాలు పరిశీలించి తదుపరి అనగా 2వ స్థాయీ సంఘ సమావేశమునందు సమగ్రమైన నివేదిక యిచ్చుటకుగాను శ్రీ ఆత్కూరి రవికుమార్, కార్పోరేటర్; శ్రీమతి గుర్రం కనకదుర్గ, కార్పోరేటర్; శ్రీమతి సుకాషి సరిత, కార్పోరేటర్ మరియు ఎ.సి.(జి), సి.ఇ. మరియు సి.పి. గార్లతో కమిటీ వేయుటమైనది. |
| 5/285 | - | ది.31-3-2015 వరకు జీతములు చెల్లించుచూ, ది.1-4-2015 నుండి సదరు సిబ్బందిని కొనసాగించుటకు సరియైన కారణములతో పాటు పూర్తి వివరములు తదుపరి స్థాయీ సంఘము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/286 | - | ఆమోదించడమైనది. |
| 7/287 | -- | రికార్డు చేయడమైనది. |
| 8/288 | -- | గౌరవ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు క్యాంపు ఆఫీసు ఏర్పాటు కొరకు ముందస్తుగా కోరియున్నందున చట్ట ప్రకారము లీజు చెల్లించు పద్ధతిపై కేటాయించుచూ తీర్మానించడమైనది. |
| 9/289 | -- | ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 10/290 | -- | ఆమోదించడమైనది. |
| 11/291 | -- | ఆమోదించడమైనది. |
| 12/292 | -- | ఆమోదించడమైనది. |
| 13/293 | -- | First Highest Bidder కు కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 14/294 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 15/295 | -- | First Highest Bidder కు కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 16/296 | -- | ఆమోదించడమైనది. |
| 17/297 | -- | రికార్డు చేయటమైనది. |
| | | **అదనపు అంశముగా ప్రవేశపెట్టబడిన అంశముపై తీర్మానము** |
| 18/298 | -- | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |

సం./- జి. నాగరాజు,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు స్థాయీ సంఘు ఛైర్మన్,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ,

ఎజెండాలోని 7/287వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది03-02-2015 నుండి 09-02-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 03-02-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 09-02-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 54738695 | 15048434 | 69787129 | 27474291 | 42312838 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8161283 | 0 | 8161283 | 0 | 8161283 |
| c) ఎస్కో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్కో అక్కౌంటు - హడ్కో | 60229427 | 0 | 60229427 | 23881694 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 34307898 | 0 | 34307898 | 0 | 34307898 |
| **3) ఇతరఫండ్సు** | | 0 | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 40805476 | 0 | 40805476 | 0 | 40805476 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 198377568 | 0 | 198377568 | 0 | 198377568 |
| c) ఎడ్యుకేషను ఫండ్స్ | 9587207 | 0 | 9587207 | 0 | 9587207 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1305298 | 0 | 1305298 | 0 | 1305298 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ఎసిడిపి | 6383988 | 0 | 6383988 | 0 | 6383988 |
| l) రోడ్డు గ్రాంట్ | 50290828 | 0 | 50290828 | 0 | 50290828 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 41376009 | 0 | 41376009 | 0 | 41376009 |

| ది.03-02-2015 నుండి ది.09-02-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| | |
| **జమలు** | **మొత్తం** |
| ట్యాక్సులు | 908321 |
| ఇతర పన్నులు | 14140113 |
| **మొత్తం రూ.** | **15048434** |
| | |
| **ఖర్చులు** | |
| **ఎస్టాబ్లిష్మెంట్** | |
| ఎల్.టి.సి.సి.హెచ్.టి.సి.సి చార్జీలు | 23881694 |
| ఆయిల్ బిల్స్ | 3063674 |
| కాంట్రాక్టు వర్క్స్ బిల్స్ | 483277 |
| **ఇన్‌కమ్ ట్యాక్సు** | 11959 |
| వ్యాట్ | 26077 |
| లేబర్ సెస్సు | 5215 |
| క్యాసి..చార్జీలు | 2395 |
| **మొత్తం రూ.** | **27474291** |

విజయవాడ నగరపాలక సంస్థ

ది10-02-2015 నుండి 15-02-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 10-02-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 15-02-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 42312838 | 3616209 | 45929047 | 2051920 | 43877127 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8161283 | 0 | 8161283 | 0 | 8161283 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘుము | 34307898 | 0 | 34307898 | 0 | 34307898 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 40805476 | 0 | 40805476 | 0 | 40805476 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 198377568 | 0 | 198377568 | 1473502 | 196904066 |
| c) ఎడ్యుకేషను ఫండ్స్ | 9587207 | 0 | 9587207 | 0 | 9587207 |
| d) ఐఎల్సియస్ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1305298 | 0 | 1305298 | 0 | 1305298 |
| f) ఎస్జెఎస్ఆర్వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ఎసిడిపి | 6383988 | 1554851 | 7938839 | 1554851 | 6383988 |
| l) రోడ్డు గ్రాంట్ | 50290828 | 0 | 50290828 | 0 | 50290828 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 41376009 | 0 | 41376009 | 580205 | 40795804 |

| ది.10-02-2015 నుండి ది.15-02-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| | |
| జమలు | మొత్తం రూ. |
| ట్యాక్సులు | 96668 |
| ఇతర పన్నులు | 3519541 |
| మొత్తం రూ. | **3616209** |
| | |
| ఖర్చులు | |
| ఎస్టాబ్లిష్‌మెంట్ | |
| స్కూల్ కంటెంజెంట్ వేతనములు | 369317 |
| ఉద్యోగుల జీత భత్యములు | 661803 |
| హెల్త్ సెక్షన్ బిల్సు | 405240 |
| వెహికల్ డిపో బిల్లులు | 100266 |
| ట్రావెలింగ్ ఎక్స్‌పెన్సెస్ | 54586 |
| వాహనముల ఇన్సూరెన్సు చార్జీలు | 420708 |
| యుసిడిసెక్షన్ బిల్లులు | 40000 |
| మొత్తం రూ. | **2051920** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 17/297వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది 16-02-2015 నుండి 21-02-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 16-02-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 21-02-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 43877127 | 83486568 | 127363695 | 6597831 | 120765864 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8161283 | 0 | 8161283 | 0 | 8161283 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 34307898 | 0 | 34307898 | 9290624 | 25017274 |
| **3) ఇతరఫండ్సు** | | 0 | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 40805476 | 0 | 40805476 | 0 | 40805476 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 196904066 | 0 | 196904066 | 18845671 | 178058395 |
| c) ఎడ్యుకేషన ఫండ్స్ | 9587207 | 0 | 9587207 | 0 | 9587207 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1305298 | 0 | 1305298 | 0 | 1305298 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ఎసిడిపి | 6383988 | 1554851 | 7938839 | 1554851 | 6383988 |
| l) రోడ్డు గ్రాంట్ | 50290828 | 0 | 50290828 | 3664330 | 46626498 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 40795804 | 0 | 40795804 | 9585463 | 31210341 |

**ది.16-02-2015 నుండి ది.21-02-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక**

| | |
|---|---|
| | |
| **జమలు** | **మొత్తం** |
| ట్యాక్సులు | 67283831 |
| ఇతర పన్నులు | 16202737 |
| **మొత్తం రూ.** | **83486568** |
| | |
| **ఖర్చులు** | |
| **ఎస్టాబ్లిష్మెంట్** | |
| **ఉద్యోగుల జీత భత్యములు** | 796966 |
| డ్వాక్వా ఉద్యోగుల వేతనములు | 11116 |
| పిఆర్ఓ సెక్షన్ బిల్లులు | 113185 |
| హెల్త్ సెక్షన్ బిల్లు | 51360 |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | 45509 |
| ఫోన్ బిల్లు | 356567 |
| **ఇన్‌కమ్ ట్యాక్సు** | 25744 |
| వ్యాట్ | 77719 |
| ఇ.యస్.ఐ. | 857 |
| ఇ.పి.యఫ్ | 3376 |
| రియల్ ఎనర్జీ | 4000000 |
| వెహికల్ డిపో బిల్లులు | 214288 |
| ·ఇ.యం.డి.డిపాజిట్టులు | 4136 |
| కాం ట్రాక్టు వర్కు బిల్లులు | 888008 |
| పోస్టల్ స్టాంపులు | 9000 |
| **మొత్తం రూ.** | **6597831** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.